నిధులు లేక.. పనులు జరగక

- అసంపూర్తిగా సమీకృత మార్కెట్, ధోబీఘాట్ నిర్మాణ పనులు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిన వైనం
- పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు

ఆలేరు : అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమీకృత మార్కెట్, ధోబీఘాట్ నిర్మాణ పనులు నిధుల్లేక అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మున్సిపాలిటీ ప్రజలు కూరగాయలు, మాంసం, కోడి, చేపలు తదితర వాటిని ఒకే దగ్గర విక్రయించేందుకు సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌తో పాటు కులవృత్తులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పట్టణ కేంద్రంలో మోడ్రన్ దోబీఘాట్ నిర్మించేందుకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు మిగిలిన పనులు చేయకుండా అసంపూర్తిగా వదిలేశారు.

మూడేళ్లుగా పూర్తికాని నిర్మాణం..

మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి గత ప్రభుత్వం 2022లో సుమారు రూ.2కోట్ల నిధులను కేటాయించింది. దీంతో మంతపురికి వెళ్లే మార్గంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను చేపట్టారు. విడుదలైన నిధుల మేరకు పనులను చేసిన సదరు కాంట్రాక్టర్ మిగతా పనులు చేయడం ఆపేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేస్తుండడం తో వెజ్,నాన్‌వెజ్ కోసం చేపట్టిన నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. నిర్మాణాల వద్ద పిచ్చిమొక్కలు పెరిగి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి.




అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, ధోబీఘాట్

ధోబీఘాట్‌ది అదే పరిస్థితి..

ఆలేరులోని మంతపురికి వెళ్లే రోడ్డు పక్కన ఆధునిక ధోబీఘాట్ నిర్మాణానికి రూ.2కోట్ల నిధులను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. 2023 సెప్టెంబర్‌లో పనులను ప్రారంభించారు. నిధులు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఈ పనులను అర్ధాంతంగా ఆపేశాడు. దీంతో ఆధునిక ధోబీఘాట్ తో తమ కష్టాలు తీరుతాయని భావించిన రజకులకు నిరాశే మిగిలింది. ఈ ప్రాంతం కూడా తాగుబోతులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ప్రభుత్వం త్వరగా నిలిచిన పనులను పూర్తి చేయించాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



నీటి సౌకర్యం లేక రజకులు బట్టలు ఉతికేందుకు ఇబ్బంది పడుతున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఆధునిక ధోబీఘాట్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతున్నాం

–తునికి గణేష్ ఆలేరు

ఇబ్బందులు పడుతున్నాం



ఆలేరు ప్రజలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డుకు నిధులు మంజూరు చేసి నిలిచిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి. ఈ మార్కెట్ అందుబాటులోకి వస్తే ప్రజలకు వెజ్,నాన్ వెజ్ అన్ని ఒకేచోట లభించే వెసులుబాటు కలుగుతుంది. ఇందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

–బైరి మహేందర్,ఆలేరు

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

తుర్కపల్లి : మండలంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సామాజిక తనిఖీ నిర్వహించారు. జిల్లా అడిషనల్ డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ గుర్రం సురేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పనుల నాణ్యత, కూలీలకు జరిగిన చెల్లింపులపై చర్చించారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో 10 తనిఖీ బృందాలు నిర్వహించిన పరిశీలనల్లో సిబ్బంది చేసిన పలు లోపాలను గుర్తించారు. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో కూలీల వేతనాలు, మెటీరియల్ ఖర్చులు మొదలైన వివరాలను తనిఖీ బృందాలు పరిశీలించాయి. మండల వ్యాప్తంగా మొత్తం 416 పనులు పూర్తి కాగా కూలీలకు రూ.4.99 కోట్ల వేతనాలు చెల్లించారని, మెటీరియల్ ఖర్చు రూ.36.55 లక్షలు అయినట్లు ఆడిట్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి మందాడి ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీఓ లెంకల గీతారెడ్డి, అంబుడ్స్ పర్సన్ వీరమల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, పషియొద్దీన్, ఏఈ చక్రధర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, గోవింద్ కాశన్న, ఏపీఓ నారాయణ, నర్సయ్య, యశోద, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు

రామన్నపేట : రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన వర్కట్‌పల్లి ఏఎన్ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుష్పలత డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుజాత మృతదేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని చిట్యాల–భువనగిరి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. సుజాత కుటుంబానికి న్యాయం చేస్తామని జిల్లా వైద్యాధికారి ఫోన్‌లో హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గొరిగె సోములు, తుర్కపల్లి సురేందర్, కందుల హన్మంత్, అప్పం సురేందర్, జనపాల రాములు, గాదె నరేందర్, మీనా, సుమతి, విజయలక్ష్మీ, రత్నాభాయ్, నాగలక్ష్మి, సునంద తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భువనగిరిని సుందరంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



మీడియన్ ప్లాంటేషన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రె అన్నారు. ఆదివారం పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద మీడియన్ ప్లాంటేషన్ (గార్డెన్) పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రోడ్డు గుండా ఆక్రమణలు తొలగించాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. పట్టణంలోని జగదేవపూర్ రోడ్డు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించామన్నారు. ప్రమాదాల నివారణకు సంబంధిత అన్నీ శాఖల అధికారులతో అనుమతులు పొంది ఇరువైపులా రోడ్డు వైడింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, నాయకులు కూర వెంకటేశం, బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బెండె శ్రీకాంత్, లయిఖ్‌అహ్మద్, చిక్కుల వెంకటేశం, అతహర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

బొమ్మలరామారం : కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. పంచాయతీ కార్మికులకు రెగ్యులర్ వేతనాలు చెల్లించకుండా హామీలన్నిటిని ప్రభుత్వాలు తుంగలో తొక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, నారాయణ, స్వరూప, నర్సమ్మ, పోచమ్మ, దేవమ్మ, మహేశ్వరి, మంజుల పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం అభివృద్ధికి కృషి

వలిగొండ : కల్లు గీత కార్మిక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆ సంఘం మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల సేఫ్టీ మోకులు అందజేయాలన్నారు. ఉచితంగా బైకులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఈత వనం పెంచడానికి ప్రభుత్వ భూమి కేటాయించాలన్నారు. సమావేశంలో రేఖల లక్ష్మీనారాయణ, పలుసం స్వామి, కొండూరు అంజయ్య, పలుసం మచ్చగిరి, పలుసం లింగం, గోపాల్, శంకరయ్య, స్వామి, ధనుంజయ. పలువురు గీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సులు ఆపాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామ స్టేజీ వద్ద సూర్యాపేట, తొర్రూరు, యాదగిరిగుట్ట డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు ఆపాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల శ్రీధర్‌రెడ్డి, లెంకల వేణు ఆదివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సులు ఆపక పోవడంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.

కరాటే విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామానికి చెందిన 25 మంది విద్యార్థులు గత మూడు నెలలుగా హైదరాబాద్‌కు చెందిన జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. వారికి కరాటే మాస్టర్ ఠాకూర్ భగవాన్ సింగ్ శిక్షణ ఇచ్చారు. బెల్ట్ గ్రేడ్ పరీక్షలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో ఆదివారం హైదరాబాద్‌లో మాస్టర్ భగవాన్ సింగ్ చేతులమీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, జింక నరేందర్, నాగరాజు, ప్రశాంత్, కృష్ణ, చారణ్య తదితరులు పాల్గొన్నారు.

24న జిల్లా కమిటీ సమావేశం

భువనగిరిటౌన్ : పట్టణంలోని సుందరయ్య భవనంలో ఈ నెల 24న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, జిల్లా కమిటీ సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు సభ్యులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడులు ఓరుగంటి స్వామి తల్లి ఓరుగంటి అండాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కొడితాల నాగరాజు, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, ఐటీపాముల ప్రభాకర్, జనుకల కృష్ణ, బండ నరేష్, శ్రీను పాల్గొన్నారు.

కుమ్మర కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి



నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

భువనగిరి టౌన్ : కుమ్మరులు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్‌గిరి దయానంద్, కోశాధికారి ఆమంచి రాజలింగం, ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కుమ్మర సంఘం నూతన కమిటీకి వారు నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షుడిగా ఓరుగంటి గో పాల్, ప్రధాన కార్యదర్శిగా దరిపెల్లి ప్రవీణ్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేశం, వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్నగారి కృష్ణ, ఉద్యోగ విభాగం అధ్యక్షుడు తాడూరి సత్యం, లీగల్ సెల్ విభాగం అధ్యక్షుడు తాడూరి బాలమల్లేష్, రాజకీయ విభాగం అధ్యక్షులుగా మార్పాకుల భిక్షపతి, జీవిలికపల్లి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు చినగారి బలరాం ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షుడు రాచకొండ కృష్ణయ్య, వృత్తిదారుల విభాగం అధ్యక్షుడు గుండాల గోవర్ధన్, యువత విభాగం అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కుమ్మంబటి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా అంజయ్య

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన చాతరాశి అంజయ్య కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన కుమ్మరి సంఘం సమావేశంలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు నడికుడి జయంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్‌లు నియామక పత్రాన్ని అందజేశారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జంగయ్య

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం వృత్తిదారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన దోమ్మాటి జంగయ్య ఎన్నికయ్యారు. ఈ ఆదివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయనకు సంఘం నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పద్మబ్రాహ్మణ పురోహితులను ప్రోత్సహించాలి



వినతి పత్రం అందజేస్తున్న పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం నాయకులు

రాజాపేట : పద్మబ్రాహ్మణ పురోహితులతో పద్మశాలీలు వైదిక కార్యక్రమాలను జరిపించుకొని వారిని ప్రోత్సహించాలని పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాటి నరేందర్ కోరారు. ఆదివారం పద్మబ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్తమార్కండేయ పద్మశాలీ సంఘం రాజాపేట కమిటీ సభ్యులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురోహిత, సిద్ధాంత, వాస్తు వంటి వాటిలో నిష్ణాతులైన పురోహితులు పద్మబ్రాహ్మణ పురోహిత సంఘంలో ఎందరో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు బల్ల హేమంత్‌కుమార్, పురోహితుడు బల్ల చంద్రమౌళి, పద్మశాలీ సంఘం గౌరవ సలహాదారు ఆడెపు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, కోశాధికారి చుంచు నారాయణ, సభ్యులు వెంకటేశం, స్వర్గం బాలకిషన్, నాయకుడు ఆడెపు గణేష్ పలువురు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తులు

తుర్కపల్లి : యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి కోసం తుర్కపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దనావత్ శంకర్‌నాయక్ ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. భువనగిరి విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకుడు శరత్ రౌత్, టీపీసీసీ పరిశీలకురాలు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయికి దరఖాస్తు పత్రాలను సమర్పించారు.గతంలో జెడ్పీటీసీ, సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు వంటి బాధ్యతలు నిర్వహించినట్లు వారికి తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ద్యాన కృష్ణారెడ్డి, యాదగిరి, చాడ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తడక వెంకటేశ్వర్లుకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతూ పలువురు నాయకులు ఆదివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి, డీసీసీ ఎన్నికల పరిశీలకుడు సంజయ్ రౌత్, సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, యూత్‌కాంగ్రెస్ నాయకుడు రంగనాథ్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మెరుగు శశికళ, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సూరెపల్లి రమేశ్, సుర్వి వెంకటేశ్, పాక జంగయ్య, అనిల్ తదితరులు ఉన్నారు.

చేనేత రుణమాఫీ అమలు చేయాలి

మోత్కూరు : చేనేత కార్మికులకు రుణమాఫీ, నేతన్న భరోసా వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికుల పింఛన్ రూ.4000 పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్ల నామ్‌దేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ ఉన్నారు.

గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఆదివారం గీత పనివారల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి, చంద్రయ్య, వీరమళ్ళ యాదయ్య, బద్దం యాదయ్య, పాలకూర్ల యాదయ్య(సూర్య), మొగుదాల సత్తయ్య, గాలయ్య, భిక్షం, నర్సింహ, ముత్యాలు, రమేష్, జంగయ్య పాల్గొన్నారు.

విరిగిపడితే ప్రమాదమే..



పెద్దపడిశాలలో ప్రమాదకరంగా ఉన్న ఎండిన చెట్టు

గుండాల : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్ల వెంట ఎండిన చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈదురు గాలులకు ఎండిన చెట్లు కూలిపోయే ప్రమాదం ఉంది. దీంతో రోడ్ల వెంట ప్రయాణించే వాహనదారులు భయం భయంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెద్దపడిశాలలో రోడ్డు వెంట ఉన్న భారీ వృక్షం ఎండిపోయి కొమ్మలు విరిగిపడుతున్నాయని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల వెంట ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



రాజాపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బీబీనగర్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



రామన్నపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి



ఆలేరు రూరల్ : మంతపురి గ్రామంలో ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్

రాజాపేట : రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం దళారుల పాలు కాకుండా, వారికి మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలపురి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిలివేరు బాలరాజుగౌడ్, మాలోతు విఠల్‌నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, నాయకులు పెంటయ్యగౌడ్, అంకతి బాలయ్య, శ్రీశైలం, జెల్ల భిక్షపతిగౌడ్, నరేష్, నీరటి బాలనర్సయ్య, ఐరేని నవీన్, మర్ల నాగరాజు, చిమ్మి సత్యనారాయణ, మేడిశెట్టి సురేందర్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

బీబీనగర్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నరావులపల్లి, బ్రహ్మణపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత, హమాలీ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని టోకెన్ నంబర్ల ప్రకారం కాంటలు వేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, వెలుగు ఏపీయం మీనా, నాయకులు గోళి పింగళ్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, బాలచందర్, బాల్‌రాజు, మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

ఆలేరు రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేష్ గౌడ్ సూచించారు. మండలంలోని మంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కూళ్ల సిద్దులు, వెంకట్‌రెడ్డి, పేరపు రాములు, ఎల్లయ్య, నోముల చంద్రశేఖర్, బిట్కూరి సిద్దులు, మధుసూదన్‌రెడ్డి, రాములు, బాబు పాల్గొన్నారు.

అమ్మనబోలులో..

మోటకొండూర్ : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజుగౌడ్, నాయిని రామచంద్రారెడ్డి, ఇందూరి వెంకటరెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

రామన్నపేట : కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్, ఎఫ్‌పీఓల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ అంబటి ఉపేంద్రమ్మ రవిందర్‌రెడ్డి డీపీఎం బాలరాజు, ఏపీఎం జానిమియా, సీఈఓ జంగారెడ్డి డైరెక్టర్లు కల్లూరి సైదమ్మనాగేష్, నాగు అంజయ్య, ఎం.కొండల్‌రెడ్డి, దిండిగాల సత్తయ్య, బొక్క పురుషోత్తంరెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, బత్తుల క్రిష్ణగౌడ్, బొక్క జయచంద్రారెడ్డి, సీసీలు నర్సింహ, నర్సిరెడ్డి, మౌనిక, క్రిష్ణవేణి, కవిత, రేణుక, దివ్య,సుజాత, పారిజాత, అనిత, స్వర్ణలత, విజయలక్ష్మీ, ఉష, విమల, మధుప్రియ, లింగమణి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ : కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరూర్ పీఏసీఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్ రాం రెడ్డి అన్నారు. మండలంలోని ఆరూర్, జంగారెడ్డిపల్లె, అప్పిరెడ్డిపల్లె, గంగాపురం, గురునాడుపెల్లి, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తపురం, గోపరాజుపెల్లి, మొగిలిపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. మండలంలోని రెడ్లరేపాక, పహిల్వాన్ పురం, టేకుల సోమారం, సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాల్వ, బుర్లగడ్డ, నెమిలకాల్వ, లోతుకుంట, నర్సాయగూడెం, వేములకొండ , దుప్పెల్లి, నర్సాపురం, ఎం. తుర్కపల్లి, వెల్వర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు వాకిటి అనంతరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, చెరుక తిరుపతమ్మ, కీసర రాం రెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, కాసుల కృష్ణ, తుర్కపల్లి సురేందర్, షెమ్మయ, ఆవుల నరసింహ, ఏపీఎం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు శాశ్వత మడిగెలు కట్టించాలి

భువనగిరి టౌన్ : భువనగిరి పట్టణంలో జగదేవ్ పూర్ చౌరస్తాలోని ఎడమ వైపు ప్రాంతంలో దుకాణాలు నడుపుతున్న చిరు వ్యాపారులకు శాశ్వత మడిగెలు కట్టించి ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఆదివారం జగదేవ్‌పూర్ చౌరస్తాలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యేకు చిరు వ్యాపారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. జగదేవ్‌పూర్ రోడ్డులోని చిరు వ్యాపారుల డబ్బాల వెనుక గల సీసీ బ్యాంకు ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే కిరాయిలు చెల్లిస్తారని, నిరుపేదలైన చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించిన వారు అవుతారని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి అభివృద్ధిలో భాగంగా జగదేవ్ పూర్ రోడ్డును వెడల్పు చేస్తున్నామని, చిరు వ్యాపారులు తమ డబ్బాలను కొంతమేర సెట్ బ్యాక్ చేసుకోవాలని, డబ్బాలు తొలగించే ఆలోచన లేదని, ప్రత్యామ్నాయం ఆలోచిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్‌బాబు, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు గుర్రాల శ్రీను, ఉపాధ్యక్షులు మంద బాబు, ఎండీ.జియావుద్దీన్, ప్రధాన కార్యదర్శి కిషన్‌లాల్, సహాయ కార్యదర్శి స్వప్న, కోశాధికారి ఎండీ.ఖలీల్, నాయకులు గుర్రాల పాండు, సామల జంగయ్య, ఎండీ.సాజిద్, ఆంజనేయులు, హెరెకర్ చోటు, మహేష్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కాంగ్రెస్ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డు నుంచి కామునిగూడెం వరకు, తిమ్మాపురం ఎక్స్‌రోడ్డు నుంచి బస్టాండ్ మీదుగా సబ్ స్టేషన్ వరకు రోడ్డు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ప్రభుత్వ విప్ త్వరలో మంజూరు చేయనున్న రోడ్లలో తొలి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య ఉన్నారు.

అనంతారంలో ఆర్ఎస్ఎస్ పద సంచలన్



పద సంచలన్ నిర్వహిస్తున్న స్వయం సేవకులు

భువనగిరి : ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) స్థాపించి వందేళ్లు పూర్తియిన సందర్భంగా మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం రాత్రి పద సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పదసంచలన్‌లో పాల్గొన్న స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు.

వర్షానికి తడిసిన ధాన్యం



గుండాల : వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ఆదివారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులకు చెందిన ధాన్యం తడిసిపోయింది. రాశుల కింద నీరు నిలిచి ధాన్యం కొట్టుకుపోయింది. వర్షాల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ఈదురుగాలులకు చేతికొచ్చిన వరి చేలు నేలవాలాయి.

ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా శ్రీను

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడిగా పోతగల్ల శ్రీనుమాదిగను నియమిస్తూ ఆదివారం మండల అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల లింగస్వామి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు కరగల్ల కుమార్, భిక్షపతి, శ్యాంబాబు, ములపురం రవి, కుక్క భిక్షపతి, బాలస్వామి, లింగస్వామి, రాజు, భాను పాల్గొన్నారు.